ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం । 11 । మే । 2025 । పేజీలు: 2

## దేశ రక్షణ కోసం విధుల్లోకి జవాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10. జుక్కల్ నియోజకవర్గం మండల కేంద్రానికి చెందిన సీఆర్పీ ఎఫ్ జవాన్ బండివార్ పరుశురాం మిలటరీ ఉన్నత అధికారుల ఆదేశాలతో శుక్రవారం హుటాహుటిన విధుల్లో చేరేందుకు తరలివెళ్లారు. భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో అత్యవసర పరిస్థితులతో విధుల్లోకి చేరినట్లు పరుశురాం కుటుంబ సభ్యులు తెలిపారు. పరు శురాం ఈ నెల 2న మద్నూరు సెలవులపై వచ్చాడని, ఈ నెల 30వ తేదీ వరకు సెలవులు ఉండగా హఠాత్తుగా బయలుదేరి వెళ్లినట్లు వారు తెలిపారు.

### జిల్లాలో 2 లక్షల 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని

# కొనుగోలు చేసాం



## జిల్లా సహకార అధికారి రామ్మోహన్

నాగిరెడ్డి పేట్,మే10(ప్రజాజ్యోతి): జిల్లాలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యం ఉందని ఇప్పటివరకు 2 లక్షల 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ తెలిపారు. శనివారం నాగిరెడ్డి పేట్ మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ పరిధిలోని వాడి,చినూర్,నాగిరెడ్డి పేట్, మాల్తుమ్మెద,గోలిలింగాల,లింగంపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల ద్వారా 2 లక్షల ఆరు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం,ఐకెపి ద్వారా 74 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో తూకం వేసిన బస్తాలను టార్పలిన్లతో కప్పివుంచి,వెంటనే మిల్లులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఈఓ సందీప్ కు ఆదేశించారు. అలాగే ట్యాబ్ ఎంట్రీ ని కూడా త్వరిగతిన పూర్తి చేసి రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని సెంటర్ ఇన్చార్జ్ లకు,ట్యాబ్ ఆపరేటర్లకు ఆదేశించారు. ఆయన వెంట మానిటరింగ్ అధికారి నర్సింలు,సొసైటీ సీఈఓ సందీప్,సెంటర్ ఇంచార్జులు,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికై విరాళం

మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 10. మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వేంకట సాయి బాబా దివ్య జ్యోతి నిజామాబాద్ వాస్తవ్యులు దేవస్థానము వద్ద జరుగుతున్నటువంటీ అభివృద్ది పనులను చూసి వారి వంతు సహాయంగా 51116/-(యాభై ఒక్క వేల ఒక వంద) రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు మరియు ఆలయ కమిటీ సభ్యులుకు అందజేయడం జరిగింది. అనంతరం వారికి శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేయడం జరిగింది.

# తప్పిన పెనుప్రమాదం..



నాగిరెడ్డిపేట్, మే10(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది .స్థానికుల వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన దుర్గం రాములు ,పెంటవ్వ వృద్ధ దంపతులు ఇద్దరు ఇంటిలో కాగా భార్య పెంటవ్వకు నిలిచి వంట చేసే ఓపిక లేక సిలిండర్ పైన ఉండి స్టవ్ ను నేలపై పెట్టుకుని నిత్యం వంట రోజు లాగా వంట చేసేందుకు సిలిండర్ రెగ్యులేటర్ ను ఆన్ చేసి పొయ్యి ముట్టిస్తున్న క్రమంలో రెగ్యులేటర్ వద్ద మంటలు చెలరేగడం జరిగిందని వృద్ధురాలు కేక వేయడంతో చుట్టు ప్రక్కల వారు గమనించి సిలిండర్ ను బయట వాకిట్లోకి తీసుకువచ్చి దానిపై బొంతలతో నీళ్లు చల్లి గ్యాస్ కాళీ అయ్యేవరకు మంటలు చెలరేగాయని వృద్ధురాలు చీర కొద్దిగా అంటుకుందని దింతో త్రుటిలో పెను ప్రమాదం తప్పిందని,సిలిండర్లు పేలకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారని స్థానికులు తెలిపారు.

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

# తల్లి కూతుళ్ల దుర్మరణం



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 10. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్దగుల్ల తండాలో శనివారం ఉదయం ఇంట్లో ఉన్న కూలర్ కు విద్యుత్ షాక్ తగిలి తల్లి కూతుర్లను దుర్మరణం చెందిన సంఘటన గ్రామస్తులను కలిచివేసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తల్లి కాంషాబాయి, (30) కూతురు శివనీ (12) ఉదయం లేవగానే కూలర్ ను ఆఫ్ చేయడానికి వెళ్లినప్పుడు కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు వారు తెలిపారు. గత వారం రోజుల నుంచి గ్రామంలో ఎవరి ఇంట్లో చూసినా ఏ వస్తువును ముట్టుకున్న విద్యుత్ షాక్ తగులుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయం ఎన్నోసార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపినప్పటికీ వారు పట్టించుకోలేదని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని కుటుంబీకులు రోధిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న జుక్కల్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## జిల్లా టీయుసిఐ యూనియన్ పిలుపు

**ఆర్మూర్, మే 10 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్., ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీయుసిఐ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు ఎం. ముత్తేన్న, ప్రధానకార్యదర్శి ఆర్.రమేష్ ,లు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు.అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు.కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు.మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం,కనీస




పెన్షన్ 9వేల అమలు కోసం,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకువ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జి. సత్తేవ్వ, జిల్లా నాయకులు కే,.రాజేశ్వర్ జి. అరవింద్, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన

# మండల విద్యా శాఖ అధికారి ఆంజనేయులు

**రెంజల్, మే 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం 8 నుండి 14 సంవత్సరాల మండల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని రెంజల్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాన్ని రెంజల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సద్వినిగం చేసుకోవాలని కోరారు ఈ శిక్షణ శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని తెలియజేశారు.
ఉత్సాహవంతులైనటువంటి విద్యార్థిని విద్యార్థులు ఉదయం ఉన్నత పాఠశాలకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రెంజల్ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు అరుణ్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి ,బాలకృష్ణ మరియు వివిధ గ్రామాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## మండలానికి 15 లక్షల 28 వేల

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**ఎల్లారెడ్డి మే-11(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులు 55 మంది లబ్ధిదారులకు15 లక్షల 28 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా గారి ఆధ్వర్యంలో సంతోష్ నాయక్ శనివారం ఆయా గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు యూత్, అధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి ఆహ్వానం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 10:** కామారెడ్డి సీఎం స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్. ఈ నెల 14న తన కూతురి నూతన వస్త్రాలంకరణ కార్యక్రామనికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. అలాగే టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్.కోదండరాం సార్ ని కలిసి ఆహ్వానించడం జరిగింది.





## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**బీపీపెట్ మండల్ ప్రజా జ్యోతి మే 10** బిబిపేట మండల్ తుజాల్పూర్ గ్రామంలో రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరలిస్తే ఆరబెట్టిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకుండా తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహంతో ఉన్న రైతులు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. ఆరబెట్టిన రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు కేంద్రాల వారు సేకరించకపోవడంతో వారిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలును రోజుల తరబడి నిర్లక్ష్యం చేయడంతో ఆగ్రహించిన రైతన్నలు ధర్నాలు వినూత్న స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. రైతుల ధాన్యాన్ని తరుగు పేరుతో రైస్ మిల్లర్లు చేయించడం లేదని సాకు చెప్పడంతో రైతన్నలు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని రైతులను సందడించడంతో కొనుగోలుపై భరోసా ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.